48వ అంశము

నగరపంచాయతి కార్యాలయము

బడంగ్ పేట్, రంగారెడ్డి జిల్లా

ఫైల్ నెం.బి1/1201/2014.

కౌన్సిల్ ప్రస్తావన

విషయం:బడంగ్ పేట్ నగరపంచాయతి – ఇంజనీరింగ్ విభాగం – బడంగ్ పేట్ నగరపంచాయతి నందు ప్రస్తుతంగల నీటి సరఫరా కుళాయిల నెలసరి చెల్లింపు రేట్లు చాలా తక్కువగా వున్నందున నగరపంచాయతి ఆర్థిక పరిపుష్టిని పెంపొందించుకొనుటకు ఇట్టి నీటి కుళాయిల నెలసరి చార్జీలు అన్ని ఏరియాలో కనీసం రూ. 100/-కు పెంచుతూ తేది 1-08-2014 నుండి వసూలు చేయుటకు ప్రతిపాదన-లు ఆమోదించుట గురించి.

నిర్దేశం:-1). పురపాలక పరిపాలన శాఖ వారి జీ.వో.ఎం.ఎస్. నెం. 303, తేది. 03-08-2004.

***

ప్రతిపాదన:-

బడంగ్ పేట్ నగరపంచాయతి నందలి వివిధ వార్డులలో వసూలు చేయబడు నీటి సరఫరా కుళాయిల నెలసరి చెల్లింపు చార్జీలు ప్రస్తుతం చాలా తక్కువగా కలవు. ఇట్టి రేట్లు గ్రామ పంచాయతి నందు నిర్ణయించడము జరిగినది మరియు ప్రస్తుతం నగర పంచాయతి నందు నీటి వనరులు తక్కువగా ఉన్నందున హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై మరియు సీవరేజి బో వారి నుండి నీటి సరఫరా చేయుచున్నాము. దీనికి గాను నెలసరి చార్జీలు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై మరియు సీవరేజి బోర్డు వారికి చెల్లించవలయును. ఇట్టి నిర్వహణ వ్యయనములు తక్కువ రేట్లు తో వసూలు చేయు నీటి సరఫరా కుళాయిల నెల సరి చెల్లింపు రేట్లు తో భరించుట కష్ట సాధ్యమగుచున్నది. మరియు బడంగ్ పేట్ నగర పంచాయతి ఆర్థిక పరిపుష్టిని దృష్టిలో వుంచుకొని నీటి సరఫరా కుళాయిల నెలసరి చెల్లింపు చార్జీలు పెంచవలసిన అవసరమున్నది. మరియు ప్రభుత్వం పురపాలక పరిపాలన శాఖ వారి జీ.వో.ఎం.ఎస్. నెం. 303, తేది 05-08-2004 ద్వారా జనరల్ ట్యాప్ కనెక్షన్ డొనేషన్ రూ. 4000/- నుండి రూ.6000/-లకు, ఓ.వై.టి ట్యాప్ కనెక్షన్ డొనేషన్ రూ.7000/- నుండి రూ.10,500/- లకు మరియు వాటర్ చార్జీలు నెలకు రూ.100/-లు చేస్తూ ఆదేశాలు జారి చేశారు.మరియు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెల్ల రేషన్ కార్డుల (బి.పి.యల్) వారికి వాటర్ ట్యాప్ కనక్షన్ డొనేషన్ రూ.200/- లతో నీటి కుళాయి ఇవ్వవలసి ఉన్నది. మరియు బడంగ్ పేట్ నగర పంచాయతి నందలి వివిధ వార్డులలో చాలా వరకు అనధికారిక ట్యాప్ కనెక్షన్ లు ఉన్నట్లు ఫీల్డ్ విజిట్ నందు తెలిసినది.దీని వలన కూడా నగర పంచాయతికి ఆర్థిక పరిపుష్టి తగ్గు తున్నది. ప్రస్తుతం బడంగ్ పెట్ నగర పంచాయతి లోని వివిధ ఏరియాలలో నీటి కుళాయి నెలసరి చార్జీలు ఈ క్రింది విధంగా వున్నవి.

| క్ర.సం. | ఏరియా వివరములు | ప్రస్తుతం వసూలు చేయబడుతున్న రేట్లు |
|---|---|---|
| 1 | బడంగ్ పెట్ | 50.00 |
| 2 | అల్మాస్ గూడ | 80.00 |
| 3 | మామిడి పల్లి | 50.00 |
| 4 | గుర్రంగూడ | 50.00 |
| 5 | బాలాపూర్ | 60.00 |
| 6 | నాదర్ గూల్ పాత గ్రామము కాలనీలో | 15.00 |
| | కాలనీలలో | 25.00 |

| | | |
|---|---|---|
| | | 25.00 |
| 7 | వేంకటాపూర్ | 25.00 |
| | బాలాజి నగర్ | 50.00 |
| | మల్లపూర్ | 50.00 |
| | సుల్తాన్ పూర్ | 25.00 |
| 8 | కుర్మల్ గూడ | 0.00 |
| 9 | కమర్షియల్ | |

కావున బడంగ్ పేట్ నగరపంచాయతి నందు ప్రభుత్వ ఉత్తర్వులను అమలు పరుచుటకు మరియు నగర పంచాయతి యొక్క ఆర్థిక పరిస్థితిని పెంపొందించుకొనుటకు పై వార్డులలో తక్కువ గా ఉన్నటువంటి నీటి కుళాయి నెల సరి చార్జీలు కనీసం రూ.100/-లకు, కమర్షియల్ నీటి కుళాయి నెల సరి చార్జీలు రూ.300/- లకు పెంచుటకు మరియు వివిధ వార్డులలో ఉన్నటువంటి అనధికారిక కమర్షియల్ లను రెగ్యులరైజ్ చేయుటకు పరిపాలన ఆమోదం కొరకు శ్రీయుత గౌరవ కౌన్సిల్ వారి ముందు మంజూరి నిమిత్తము సమర్పించనైనది.

కమీషనర్
బడంగ్ పేట్ నగర పంచాయతి

చైర్ పర్సన్
బడంగ్ పేట్ నగర పంచాయతి

తీర్మానం నెం: 38/14-15

తేది: 28/07/14

నీటి కుళాయిల నెలసరి చార్జీల
పెంపును అనుమతి కౌన్సిల్
మీటింగ్ నందు తీర్మానించినట్లు
మరియు అనధికారిక నీటి కుళాయిలను
రెగ్యులరైజ్ చేయుటకు ఆమోదించనైనది.

చైర్ పర్సన్ 28/7/14.
బడంగ్‌పేట్ నగర పంచాయతి